తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
27 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# మైసమ్మ తల్లి చల్లగా చూడాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
కోట మైసమ్మ తల్లి అనుగ్రహించి చల్లగా చూడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని బోయపల్లిలో జరిగిన కట్ట మైసమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊరిని కాపాడే గ్రామ దేవత కట్ట మైసమ్మ తల్లి మనందరినీ చల్లగా చూడాలని, ఆ తల్లి కరుణ కటాక్షం మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోతిలాల్, అబ్దుల్ హక్, కుమార్, నారాయణ, చందు, రవి, గోపాల్, ఆంజనేయులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చేసింది నేనే

- సంగారెడ్డి, జహీరాబాద్ నాలుగు లైన్ల రోడ్డుకు కృషి చేశా
- పది సంవత్సరాలు బీబీ పాటిల్ చేసింది ఏమీ లేదు
- జన జాతర సభలో ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్





**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
తన హాయంలోనే జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలు మండల కేంద్రాలలో అభివృద్ధి జరిగిందని జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ శంకరంపేటలో జన జాతర మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను ఎంపీగా జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలలో అభివృద్ధి చేశానని తెలిపారు. సంగారెడ్డి,జహీరాబాద్ నాలుగు లైన్ల రోడ్డుఅలాగే సంగారెడ్డి, నాందేడ్, అకోలా రోడ్ల కోసం పార్లమెంటులో కొట్లాడి మంజూరు చేయించారని గుర్తు చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్లమెంటు సభ్యుడు బీబీ పాటిల్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన జాతర సభలో డాక్టర్ గిరిజ, రాకేష్ శెట్కార్ ఉన్నారు.

# బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు..?

## ప్రజలు ఎప్పుడో ఫిక్స్ అయ్యారు
## ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్26 (జనం సాక్షి)**
దేశాభివృద్ధి కోసం మళ్లీ మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని ప్రజలు ఎప్పుడో ఫిక్స్ అయ్యారు. బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని తప్పక అవుతారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ .విజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.ఈ సారి ఎన్డీఏకు 4వందలకు పైగా ఎంపి సీట్లు రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నారాయణపేట లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమి కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని అన్నారు.ప్రధానిపై విచిత్రమైన విమర్శలు చేస్తూ ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మచ్చలేని ప్రధానిపై మచ్చ వేయాలని చూస్తే ఆమచ్చ వారికే అంటుకుంటుందనీ గుర్తించాలని హితవు పలికారు. గతంలో భారత్ అంటే ప్రపంచ దేశాలు చిన్న చూపు చుసేవని నేడు ప్రధాని 4లో..

# ధ్వజస్తంభ ప్రతిష్టలో ఎమ్మెల్యే మేఘా

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
రేవల్లి మండలం చెన్నారం గ్రామంలోనీ ఆంజనేయ స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే పేరున ప్రత్యేక అర్చన సంకల్ప కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్, వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్, సురేష్ ,బీరయ్య, సాయిరాంరెడ్డి,జంగం రాములు, వెంకటస్వామి, జంగం బాలయ్య, మహేష్, రౌద్రారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. 4లో..



# హైదరాబాద్‌కు బస్సు సర్వీసులు రద్దు చేసిన ఆర్టిసి అధికారులు



- రావాణా శాఖ మంత్రి నియోజకవర్గంలో కాలం చెల్లిన బస్సులు కేటాయించిన ఆర్టిసి అధికారులు
- 20 రోజులుగా ప్రయాణికుల అవస్థలు పట్టని ఆర్టిసి డీఎం
- రావాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో ఆర్టిసి అధికారుల ఇష్ట రాజ్యం
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ 4లో..

## ధాన్యం కుప్పని ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు

**వెల్దుర్తి ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
వెల్దుర్తి మండలం యశ్వంత్రావుపేట్ మంగళ్పర్తి గ్రామాల శివారులో గల రోడ్డుపై ఆరబోసిన వడ్ల కుప్పను ఢీకొని మానేపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు హనుమంతు భార్య సుజాతలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడం జరిగింది. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయొద్దని పలుమార్లు సూచించిన రైతులు వారి మాటలను పట్టించుకోవడం లేదు. దీనివల్ల ప్రమిస్తంతో పాటు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా రైతులంతా వారి వడ్లను వారి వారి పొలాల్లోని ఆరబోసుకోవాలని పలు స్వచ్ఛంద సంస్థలు తెలుపుతున్నాయి.




## పదవులు కావు మాకు ఎస్సీ వర్గీకరణ ముఖ్యం

**వెల్దుర్తి ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
పదవులుకాదు వర్గీకరణ ముఖ్యం గతంలో చంద్రబాబునాయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంపీ టికెట్ ఇస్తామన్నారునాకు పదవులు ముఖ్యం కాదు ఎస్సీ వర్గీకరణ ముఖ్యమని చెప్పడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు మెదక్ జిల్లా మాసాయిపేటలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకి ఎమ్మార్పీఎస్ ఇవ్వడం జరుగుతుందని బిజెపి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మన జాతి బాగుపడాలంటే బిజెపి ఓటు వేయాలన్నారు 1994 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందని ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల పోరాటం చేశా ఎన్నో బాధలు ఎన్నో కేసులు ఎన్నోసార్లు జైలు పాలయ్యానని ఆయన వ్యక్తం చేశారు తెలంగాణలో నంబర్ వన్ మోసగాడు కెసిఆర్ అన్ని రాష్ట్ర ఏర్పడిన తర్వాత దళితులను నమ్మించి మోసం చేశారని ఎట్టి పరిస్థితిలోనూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయదని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు .



## మరుగుదొడ్డికి స్థలం ఇవ్వనన్నందుకు అన్నను చితకబాదిన తమ్ముడు

**తూప్రాన్ ఏప్రిల్ 25( జనం సాక్షి):**
మరుగుదొడ్డికి స్థలం ఇవ్వనన్నందుకు లింగ నరసింహులుపై తమ్ముడు లింగ యాదగిరి దాడి చేసి విచక్షణారహితంగా చి తలు బాదిన సంఘటన వేలూరు గ్రామంలో జరిగింది వేలూరు గ్రామానికి చెందిన లింగ నరసింహులు చెందిన స్థలంలో లింగ యాదగిరి మరుగుదొడ్డి స్థలం అడుగగా తాను కొన్న స్థలమని నేను ఇవ్వనని కరాకండిగా చెప్పడంతో కోపానికి గురైన తమ్ముడు యాదగిరి అన్నపై విచక్షణ రహితంగా కర్ర తో తలపై చేయి పై చితకబాదాడు గాయాలతో లింగ నర సింహులు గౌరారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గౌరారం ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానించాలి

**శివ్వంపేట ఏప్రిల్ 26 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్, గౌరవ అధ్యక్షుడు అక్కమొళ్ల మైసయ్య యాదవ్, కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ కాంతారావులు పేర్కొన్నారు. శుక్రవారం శివంపేట మండలం దొంతి గ్రామ రైతులు నల్ల రాములు, బాబు ఈ రబీ సీజన్లో 19 ఎకరాలలో వరి వెదజల్లిన పద్ధతిలో పంటను సాగుచేసిన రైతుల పొలాల వద్దకు వ్యవసాయ శాఖ నర్సాపూర్ డివిజన్ సంచాలకులు సంధ్యారాణి, ఏవో లావణ్య ఇతర అధికారులతో కలిసి వెళ్లి పంటలను పరిశీలించారు. ఈ క్షేత్ర ప్రదర్శనను తెలంగాణ రైతు రక్షణ సమితి సంఘం నాయకులు, కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి మాట్లాడుతూ వరి వెదజల్లె పద్ధతి ద్వారా ఎకరానికి 8 వేల



రూపాయల ఖర్చును తగ్గించుకొని ఆదా చేసుకున్నారన్నారు. ఈ పద్ధతి ద్వారా కూలీ ఖర్చులు అలాగే సమయం కూడా ఆదా చేయవచ్చు అన్నారు. ఆ తర్వాత తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్, గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వజ్ర రాజు, కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ కాంతారావు లు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు వారి యొక్క ఎన్నికల మేనిఫెస్టోలో పంట గిట్టుబాటు ధర ( ఎం ఎస్ పి) పెట్టాలని, ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరిగితే, 30 రోజుల్లో సంబంధిత రైతుకు ప్రభుత్వాలు నష్టపరిహారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వ్యవసాయ రంగం విప్లవాత్మకమైన మార్పులు దిశగా ముందుకు వెళుతుందని కానీ, మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం దెబ్బతిని పంటలో నాణ్యత కూడా లోపిస్తుందన్నారు. వ్యవసాయరంగం కుదేలు కాకముందే రైతన్న మేలుకొని పాత వ్యవసాయ పద్ధతిని అనుసరించాలని, రసాయన మందులకు బదులుగా జీవా ఎరువులైన పెంటలను పొలాలకు తరలించడం, గడ్డిని దగ్ధం చేయకుండా దుక్కిలో కలియ దున్నడం చేయాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేలుకొని వ్యవసాయ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు పంట పచ్చగా ఉన్నంతవరకే మనుషుల యొక్క బ్రతుకు అని, మడి ఎండితే మన పొట్ట కూడా ఖాళీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ లావణ్య, ఏఈఓ మాజిద్ అలి, తెలంగాణ రైతు రక్షణ సమితి సంఘం నాయకులు, ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సద్దలోనిపల్లి దేవాలయంలో పట్టపగలు దొంగతనం

**2 లక్ష రూపాయలు దోచుకెళ్లిన దొంగలు**

**మల్దకల్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు పట్టపగలే దేవాలయంలో చోరీకి గురైంది.రెండు హుండీలు పగలగొట్టి దొంగలు దోచుకెళ్లారు. దాదాపు రెండు లక్షల రూపాయలు నగదు అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామం నడిబొడ్డున ఉన్న శ్రీకృష్ణ స్వామి దేవాలయం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో దొంగలు దేవాలయంలోకి చొరబడి హుండీ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. సుమారు రెండు లక్షల రూపాయలు పైగా దొంగలు దోచుకెళ్లారని ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై సురేష్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ఎవరు దొంగతనం చేశారు అని చూద్దామంటే కూడా కెమెరాలు పనిచేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. దొంగలు ప్రధానంగా దేవాలయాలను టార్గెట్గా పెట్టుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఆలయ పూజారి



మీదనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**వెల్దుర్తి ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
వెల్దుర్తి మండలంలోని మన్నేవారు జలాల్పూర్ గ్రామ శివారులో గల కాళీమాత నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమ్మవారి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని అమ్మవారి కరుణ వల్ల ఈ ప్రాంతమంతా సస్య శ్యామలంగా మారాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు కోరారు. అనంతరం వేద పండితులు ఆమెకు ఆశీర్వచనాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ రెడ్డి తో పాటు జడ్పిటిసి రమేష్ గౌడ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ రోడ్డు క్రాస్ రోడ్ పక్కన ఓపెన్ ప్లేస్ లో మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారిని కౌన్సిలింగ్కు ఇవ్వడం జరిగింది ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# ఇంటింటా ఎన్నికల ప్రచారం ప్రారంభం

**ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 26(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా పార్లమెంటు ఎన్నికల్లోకూడా హస్తం గుర్తుకు ఓటేసి ఆదరించాలని, నారాయణపేట ఎమ్మెల్యేడాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఓటర్లను కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇంటింటా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించినట్లే, పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మన పాలమూరు జిల్లా వాసి రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నారని, వెనుకబడిన మన జిల్లాను అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులకు లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు గాను 69 జీవోను అమలు చేస్తూ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుర కౌన్సిలర్ ఎండి సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. సుధాకర్, యూత్ జిల్లా అధ్యక్షులు కోట్ల.



రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, సరాఫ్ నాగరాజు, డా. సాయిబాబు, బోయ శరణప్ప, లిఖి రఘు, కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు వినోద్, మారుతీ, బోయ రమేష్, యూసఫ్ తాజ్, మహిమూద్ ఖురేషి, అనిల్, ఎరుకలి వెంకట్రాములు, చిన్నయ్య, బండి ఆనంద్, కుర్వ మనోజ్, మసి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లిలో బిజెపి ఇంటింటి ప్రచారం

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 (జనం సాక్షి):**

గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంత కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నని బిజెపి యువ నాయకులు అన్నారు. నారాయణపేట మండలం బోయిన్ పల్లి గ్రామంలో బిజెపి యువ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు కేంద్రంలో మళ్ళీ నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని అందుకోసం పాలమూరు ఎంపిగా డి కే.అరుణమ్మ ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం



అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రతి గ్రామానికి పట్టణానికి తాగునీరు ఇంటింటికీ మరుగుదొడ్లు, ఉచిత విద్య, 10లక్షల వరకు వైద్యం5ఏళ్ల పాటు ఉచితంగా ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్నారని తెలిపారు. వందల ఏళ్ల పాటు అయోధ్య రాముడిని చూడాలన్న ప్రజల కలను రామమందిరం నిర్మించి సాకారం చేశారని అన్నారు. అలాగే రైతులకు, యువకులు, మహిళలకు అనేక పతకాలు అమలు చేశారని అలాంటి ప్రధాని నరేంద్రమోడీనీ మళ్ళీ ప్రధాని నిచేసెందుకు అండగా నిల వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సూర్య, రాము, నరేష్ సాగర్, రవికుమార్, మల్లేష్ యాదవ్, మహేందర్, రాజు సాగర్ పాల్గొన్నారు.



## కెసిఆర్ బస్సు యాత్రకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 26( జనం సాక్షి):**

మహబూబ్ నగర్ లో కెసిఆర్ బస్సు యాత్రకు పేట బిఆర్ఎస్ శ్రేణులు వాహనాలలో పెద్ద మొత్తంలో తరలి వెళ్లారని పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు విజయ సాగర్ అన్నారు. మహబూబ్నగర్లో జరిగే బస్సు యాత్రకు బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడానికి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో వాహనాలకు శుక్రవారం నాడు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహమూద్ అన్సారి సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్, చెన్నారెడ్డి బసాపురం వెంకట్ రాములు, దేవరాజ్ సిద్ధం లక్ష్మణ్, వీరేష్ (అప్పి) కలేపాక్ శేఖర్, వాయిద్ తదితరులు వాహనాలల్లో భారీ ఎత్తున తరలి వెళ్లారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బండ్ల రాజశేఖర్ రెడ్డి

**మల్దకల్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జయనందం ఆహ్వానం మేరకు వారి కుమార్తె, చంద్రకళవెడ్స్ చంద్ర శేఖర్ రిసెప్షన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి జయనందం నివాసానికి చేరుకొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వెంట నరేందర్ రెడ్డి, కృష్ణ, వందనం, అన్నయ్యలు కె.రాజశేఖర్, కె. చంద్రశేఖర్, ప్రసంగితదితరులు పాల్గొన్నారు.

## భవానీ మాత ఆలయంలో వార్షికోత్సవాలు

**నారాయణపేట మండలం ఏప్రిల్ 26 (జనం సాక్షి):**

నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని శ్రీ గిరీ పీఠంపైన కొలువైన భవానీ మాత ఆలయంలో వార్షిక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సింగారం గట్టుపై వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన సుదర్శన్, మంజుల దంపతులు 2011 ఏప్రిల్ 26న ఆలయాన్ని నిర్మించి భవానీ మాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, అలంకరణ, మహామంగళ హారతి తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి ంచారు. భక్తిశ్రద్దలతో మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అమ్మ దీవెనలతో పెళ్లికాని యువతి, యువకులకు కల్యాణ ప్రాప్తి, పెళ్ళైన దంపతులకు సంతాన



భాగ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భజన మండలి సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలం నగరంలో మొదటి సెంటర్లో శుక్రవారం రోజున శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ మరియు గొద్దాలు నవ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ పెబ్బేరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మండల నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

**మక్తల్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నర్వ మండలానికి చెందిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి నియామకం అయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయినా బంగ్లా లక్ష్మారెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమి స్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఓలేఖను విడుదల చేశారు. బీజేపీ సిద్ధాంతం, ఆదర్శలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలసి అన్ని కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారని మీ ప్రాంత



ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పతిష్టపరిచి అన్ని వర్గాలలో మరింతగా బీజేపీ పార్టీని విస్తరించడానికి కృషి చేస్తారని ఆశించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిగా నియమిస్తూ నియామక లేఖని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీ మరియు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## బ్రెయిన్ స్ట్రోక్‌తో యువకుడు మృతి

### నివాళులర్పించిన డీసీసీ కార్యదర్శి సిరాజ్ అహ్మద్

**మానవపాడు, ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

మానవపాడు మండల పరిధిలోని..అమరవాయి గ్రామానికి చెందిన జాన్ కుమారుడు క్రాంతి కుమార్ బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మరణించడంతో శుక్రవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన డీసీసీ కార్యదర్శి సిరాజ్ అహ్మద్ అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన. వెంట కాంగ్రెస్ పార్టీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## మైనం పల్లిని కలిసిన సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు పక్షాన సిద్దిపేటలో ప్రచారాన్ని నిర్వహించిన మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హనుమంత రావుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న పులిమామిడి రాజు మరియు వారి మిత్ర బృందం. మొదటగా మైనం పల్లి హనుమంతరావు పులిమామిడి రాజుకు



పార్టీలో చేరిందుకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిగా నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నీలం మధు మన అందరి బిసి ముద్దు బిడ్డ అని, మనమందరం కలిసి ఒక బిసి నాయకున్ని ఖచ్చితంగా గెలుపించు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట నుండి షాజీ భాయ్, హైటెక్ ఖదీర్, రమేష్, బోయిని రమేష్, మహేష్, రామన్న, తిర్మల్, శ్రీనివాస్, జంగన్న, నందు, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి పిల్లలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్ పంపిణీ చేసిన సిడిపిఓ

**మల్దకల్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

మండలకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో సీడీపీవో కమలాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఈసీసీఈ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు వారి తల్లిదండ్రుల ముందు పాటలు పాడి డ్యాన్స్ చేసి వారి ప్రతిభను చాటుకున్నారు 5సం పూర్తయిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్ ఇచ్చి ప్రతిభ కనబరిచిన వారికి సీడీపీవో కమలాదేవి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి పిల్లలు వారి తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు సురేఖ,లక్ష్మి రంగమ్మ, మహేశ్వరమ్మ, నవీన, పుష్పాలత, సునీత ఆయాలు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు

మొదటి పేజీ తరువాయి..

కృషి వల్ల అగ్ర దేశాల సరసన భారత్ ను నిలబెట్టారన్నారు.అలాగే గత ప్రభుత్వాలు అవినీతి అధర్మ పాలన సాగించాయి గత 10ఏళ్లలో బిజెపి ప్రభుత్వం ఒక్క మచ్చ లేని అవినీతి లేని న్యాయవంతమైన ధర్మ పాలన అందిస్తున్నారని అన్నారు.ప్రజలు రాబోయే ఎన్నికల్లో ధర్మ పాలన కావాలా అధర్మ పాలన కావాలో నిర్ణయించుకోవాలని అన్నారు.ప్రధాని విరామం లేకుండా పేదల సంక్షేమం, మహిళ సాధికారత, అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ,విదేశాలలో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఊహకు కూడా అందని అసాధారణ అభివృద్ధి సాధించిందన్నారు. అభివృద్ధి దార్శనికతను, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలన, కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం ద్వారా ఈ సారి బిజెపి కి సొంతంగా 370సీట్లు వచ్చేలా పని చేయాలని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**చేర్యాల ఏప్రిల్ 26 (జనం సాక్షి) :**

చేర్యాల పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అమలు చేస్తున్న పథకాలుకు ఆకర్షితులై సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై భారీగా చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ముస్త్యాల కిష్టయ్య, కందుకూరి ఉపేందర్, కొమురవెల్లి మండలం మర్రిముస్త్యాలకు చెందిన బొడిగం చంద్రారెడ్డి, అడ్వకేట్ భూమిగారి మనోహర్, తాటికొండ సదానందం, మల్లిగారి సూరయ్య, బండ అశోక్, ముస్త్యాల కిషోర్, గణపురం బాలస్వామి, గణపురం కళాధర్, సమీర్, షేక్ బాబా, పోరండ్ల వెంకటేశ్వర్లు, బండి శీను తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.




# జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్లలలో 14 మంది అభ్యర్థులు 18 నామినేషన్‌లు తిరస్కరణ

## రిటర్నింగ్ అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 26 (జనం సాక్షి):**

జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్లలలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్లలలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు, 68 సెట్లు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకుల గోపాల్ జి తివారి. ఐఏఎస్ సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ పరిశీనాలాలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. ట్రేనింగ్ కలెక్టర్. మనోజ్. అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు బస్సు సర్వీసులు రద్దు చేసిన ఆర్టిసి అధికారులు

హుస్నాబాద్, ఏప్రిల్ 26(జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బస్ డిపోకు చెందిన ఆర్టిసి అధికారుల ఇష్ట రాజ్యం సాగించడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి నిత్యం హైదరాబాద్ కు ప్రయాణం చేసే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు బయలుదేరే సూపర్ లగ్జరీ బస్ సర్వీసును గత 20 రోజుల క్రితం ఆర్టిసి అధికారులు రద్దు చేయడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని హుస్నాబాద్ ప్రాంతం బస్ రూట్లపై అవగాహన లేని ఆర్టిసి డిఎం, ఇతర అధికారులు మూలంగా ఇటివల ఇతర డిపోల నుండి వచ్చిన కాలం చెల్లిన బస్ సర్వీసులు తీసుకోని నడిపించడం వల్ల తరుచుగా రిపేర్ రావడం వల్ల డిపోకు వచ్చే అకొద్దిపాటి ఆదాయానికి గండిపడే పరిస్థితి నెలకొందని ఆర్టిసి డిఎం వెంకటేశ్వర్లు, అధికారుల పనితీరుపై గడిపె మల్లేశ్ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఆర్టిసి ఆర్ఎం వెంటనే స్పందించి హైదరాబాద్ వరకు సూపర్ లగ్జరీ బస్ తో పాటు ఇతర ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులను పునరుద్ధరించి హుస్నాబాద్ బస్ డిపోకు మరిన్ని నూతన బస్ సర్వీసులు తెప్పించి డిపోలో బస్సుల సంఖ్యను పెంచి హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు రావాణా సౌకర్యం మెరుగు పరచడానికి మంత్రి పోన్నం ప్రభకర్ కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు.

## డిపో మేనేజర్ వెంకటేశ్వర్లుపై వెంటనే చర్యలు తీసుకోవాలి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక బస్ డిపో అయినప్పటికీ డిపో ప్రారంభంలో మేనేజర్‌గా పని చేసిన ఖాన్ లాంటి అధికారులను నియమిస్తేనే తప్ప డిపో లాభాల బాటలో నడిచే ప్రసక్తే లేదని వెంకటేశ్వర్లు డిపో మేనేజర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఏనాడు కూడా దూరప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రావాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగకుండా ఒక్కరోజు కూడా బస్ రూట్ సర్వేలు చేసి ప్రభుత్వ,ప్రయివేటు బస్ సర్వీసుల కండిషన్ ఎలా వుంటున్నాయో, గ్యారేజ్ బాధ్యుల పనితీరుపై పర్యవేక్షణ చేయకుండా డిఎం నిర్లక్ష్యం చేయడం వల్ల చాలా సార్లు బస్ సర్వీసులు ప్రయాణంలో బస్ టైర్లు సైతం ఊడిపోయిన సంఘటనలు, మార్గం మధ్యలోనే చాలా సార్లు బస్ సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులకు తీవ్ర అంతరాయాలు జరుగుతున్నప్పటికీ, డిఎం బస్ సర్వీసుల కండిషన్ గ్యారేజ్ నిర్వహణ ఎలా నడుస్తుందని అటువైపు కన్నెత్తికూడ చూడని డిఎం వెంకటేశ్వర్లు వైఖరి మూలంగా ఆర్టిసి,ప్రయివేటు డ్రైవర్, కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. డిపో మేనేజర్ తన ఇష్టానుసారంగా షెడ్యూల్ నడిపిస్తు వెంటనే రూట్లను రద్దు చేసి ఆర్టిసి సంస్థకు నష్టం వాటిల్లే పనులను చేస్తున్నప్పటికీ జిల్లా,రాష్ట్ర ఆర్టిసి అధికారులు ఏమి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని అందువల్ల హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డిపో మేనేజర్ వెంకటేశ్వర్లుపై శాఖ పరమైన చర్యలు తీసుకోని బస్ డిపోను లాభాల బాటలో నడిపించేందుకు సమర్థవంతమైన అధికారిని మేనేజర్‌గా నియమిస్తేనే తప్ప హుస్నాబాద్ బస్ డిపో లాభాల బాటలో నడవడం చాలా కష్టతరమేనని వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలని గడిపె మల్లేశ్ కోరారు.

# చెన్నారం ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, జడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డిలా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌర్రెల కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందూరి చంద్రయ్య, తాడిపత్రి మాజీ సర్పంచ్ లోకా రెడ్డి, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో స్థానికుల సలహా, సూచనల, కోరిక మేరకు పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని బిఅరెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి.ఈ మేరకు శుక్రవారం వనపర్తి నంది హిల్స్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జిల్లా గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షులు కందూరు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లోకా రెడ్డితో పాటు మరో 50 మంది బిఅరెస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఎలాంటి గౌరవం దక్కలేదని కేవలం ప్రజా ప్రతినిధులుగా ఉన్నామే తప్ప పాలన మాత్రం మా చేతులలో లేకుండా ఉండేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దమందడి మండలం బలిజపల్లి ఎర్రగట్టు తండాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడాలి కార్యక్రమాల వివరాలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్, వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వీరభద్ర స్వామి ప్రతిష్ట మహోత్సవం



హాజరైన మహాస్వాములు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 26( జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని బొబ్బిలిగామ గ్రామంలో లింగైక్య శ్రీ గురుగంగాధర మహాస్వాముల వారి దివ్య ఆశీస్సులతో ష.బ్ర. 108 శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి నేతృత్వంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి సహిత గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, శివలింగ, నందీశ్వర, నాగులు మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 24 నుండి 26 వరకు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చివరి రోజైన శుక్రవారం నిర్వహించిన గణపతిపూజ, పుణ్యహవాచనము, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణము, అంకురార్పణము, పర్యగ్నకరణము, యాగశాల ప్రవేశం, నవగ్రహ, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, సర్వతోభద్ర లింగతోభద్ర మంటప దేవతాపూజ, అగ్ని ప్రతిష్ఠ, లక్ష్మీగణపతి హెూమము కార్యక్రమాలలో

**పూజ్యశ్రీ ష.బ్ర. 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్యులు, తంగడపల్లి. పూజ్యశ్రీ ష.బ్ర 108 శ్రీశ్రీశ్రీ సోమేశ్వర శివాచార్యులు , బిచ్కుంద. పూజ్యశ్రీ ష.బ్ర. 108 శ్రీశ్రీశ్రీ వీరేశ్వర శివాచార్యులు , దనసిరి. పూజ్యశ్రీ అవధూత శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ , బర్దీపూర్. పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత, మల్లన్న గుట్ట.**

పూజ్యశ్రీ గురువర్యులు శ్రీ మఠం రాచయ్యస్వామి, రంజోల్‌లు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మఠం బస్వరాజ్ స్వామి మఠం సంగమేశ్వర స్వామి మఠం వీరేశం స్వామిలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వీరశైవ సమాజం కార్యనిర్వహక జిల్లా అధ్యక్షులు, సూర్యోదయ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఇప్పపల్లి నర్సింలు హాజరై వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజ నిర్వహించారు.

# వాహన తనిఖీలలో నగదు పట్టివేత

**చేర్యాల ఏప్రిల్ 26 (జనం సాక్షి) :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా గట్టు విజయ్ అనే వ్యక్తి తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న లక్ష 21 వేల 200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నిక నియమావళి అమల్లో ఉన్న 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే సంబంధిత పత్రాలు దగ్గర ఉండాలని, ఇప్పటి వరకు స్వాధీన చేసుకున్న సొమ్మును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డిపాజిట్ చేసినట్టు తెలిపారు. సంబంధిత బాధితులు సరియైన ఆధారాలు తీసుకొని వెళ్లి డబ్బులు రిలీజ్ చేసుకోవాలని తెలిపారు.